తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
12- జనవరి
2026
సంపుటి 100
సంచిక 70
వెల రూ. 500

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna



## శౌర్యానికి ప్రతీక సోమ్‌నాథ్

**కిలోమీటరు పొడవునా శౌర్యయాత్ర**

**ఆలయ శిఖరంపై నేటికీ త్రివర్ణ జెండా రెపరెపలు**

**భారత్ శక్తికి నిదర్శనం**

**ఆలయాన్ని రక్షించిన అసంఖ్యాక యోధులకు ప్రధాని నివాళి**



గాంధీనగర్, జనవరి 11 : భారతీ య సంస్కృతిలో శౌర్యానికి, పరాక్రమానికి సోమ్‌నాథ్ క్షేత్రం ఒక గొప్ప నిదర్శనమని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. మొఘల్ చక్రవర్తి గజనీ మహ్మద్ ఆలయంపై దాడిచేసి వెయ్యేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం గుజరాత్‌లోని ప్రభాస పటన్‌లోని సోమ్‌నాథ్ ఆలయం వద్ద నిర్వహించిన శౌర్యయాత్రలో ఆయన మాట్లాడారు. గతంలో విదేశీ దురాక్రమణదారులు ఈ క్షేత్రంపై దాడులు చేసి విధ్వంసం సృష్టించినప్పటికీ, భారతీయ విశ్వాసాన్ని వారు ఏమాత్రం చెరిపివేయలేకపోయారని గుర్తుచేశారు.గజనీ మహ్మద్ నుంచి ఔరంగజేబు వరకు అనేకమంది విదేశీయు లు కత్తితో సోమ్‌నాథ్‌ను గెలవగలమని భావించారని, కాలక్రమంలో ఆ దురాక్రమణదారులు చరిత్రపుటలకే పరిమితమయ్యారని విమర్శించారు. నేటికీ త్రివర్ణ పతాకంతో రెపరెపలాడుతున్న ఆలయ శిఖరం.. భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెబుతోందని కొనియాడారు. వెయ్యేళ్ల కిందట మన పూర్వీకులు తమ విశ్వా సం కోసం ప్రాణాలకు తెగించి పోరాడారని, వారి పోరాట పటిమ వల్లే ఈ పుణ్యక్షేత్రం నేడు సమున్నతంగా నిలిచిందని భావోద్వేగానికి గురయ్యారు. ఆధునిక

వివరాలు2లో..



**వనదేవతల వైభవాన్ని**

## ప్రపంచానికి చాటుతాం

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

2లో..

### 16 నుంచి సీఎం

## మున్సిపల్ ప్రచారం



**ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి శ్రీకారం**

**అదేరోజు సదర్‌మాట్ బ్యారేజీ ప్రారంభం**

**ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులకే సభల బాధ్యతలు!**

హైదరాబాద్: సంక్రాంతి పండగ తరవాత మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టబోతున్నారు. ఈ నెల 16న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పర్యటన ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా బహిరంగసభలో ప్రసంగిస్తారు. అదేరోజు సదర్‌మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవంతో పాటు, చనాఖా-కోర్టా ప్రాజెక్టు సందర్శన, సభ ఉంటుందని కాంగ్రెస్ పార్టీవర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమాలతోనే మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. వాస్తవానికి ఫిబ్రవరి 3న జడ్చర్లలో నిర్వహించే బహిరంగ సభతో ప్రచారం ప్రారంభించాలని అనుకున్నా సమయం సరిపోదని.. అంతకన్నా ముందే జరపాలని తాజాగా నిర్ణయించారుశం కుస్థాపనలు.. సభలు.ఈ నెల 17న

వివరాలు2లో..



## నేడు నింగిలోకి పీఎస్‌ఎల్‌వీ

**ఉపగ్రహం ఎన్‌ఎస్‌ఐఎల్ తొమ్మిదోది**
**శ్రీహరి కోట నుంచి రాకెట్‌ను ప్రయోగించనున్న ఇస్రో**

నెల్లూరు, జనవరి 11 తరంగాలు:
శ్రీహరి కోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి నేటి (సోమవారం) ఉదయం 10.17 గంటలకు పీఎస్‌ఎల్‌వీ సీ రాకెట్‌ను ఇస్రో ప్రయోగించనుంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. రాకెట్ ప్రయోగానికి ఆదివారం(24 గంటల ముందే) ఉదయం 10.17 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్(ఎన్‌ఎస్‌ఐఎల్) తయారు చేసిన తొమ్మిదో వాణిజ్య ఉపగ్రహం ఇది. ఈ రాకెట్ ద్వారా ఈఓఎస్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపనున్నారు. దేశ రక్షణ రంగానికి ఇది అత్యంత కీలకం కానుంది. 2026లో ఇస్రో చేపడుతున్న తొలి ప్రయోగమిది. పీఎస్‌ఎల్‌వీ రాకెట్ ప్రయోగాల్లో ఇది 64వది. ఈ మిషన్ ద్వారా 8 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపుతున్నారు.

### సీఎంకు నిరుద్యోగుల వద్దకు

# వెళ్లే తీరిక లేదా..?

**నిజాయతీగా అన్నివర్గాలను మోసం చేస్తున్నాడు**

**నిరుద్యోగులకు ప్రభుత్వం భరోసా ఇవ్వాలి**

**ఇచ్చిన మాట ప్రకారం**

**ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలి**

**బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



2లో..

## మేం బాగానే ఉన్నాం

**న్యాయవాదుల ద్వారా కుమారుడికి మదురో సందేశం**



కరాకస్ : అమెరికా నిర్బంధంలో ఉన్న వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో మేము బాగున్నామని, దృఢ నిశ్చయంతో ఉన్నానని న్యూయార్క్ జైలు నుండి న్యాయవాదుల ద్వారా కుమారుడికి

వివరాలు2లో..

## ఆసుపత్రి నుంచి సోనియా గాంధీ డిశ్చార్జ్



న్యూఢిల్లీ: కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ ఆదివారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఛాతీ ఇన్ఫెక్షన్ కారణంగా శ్వాసనాళాల ఉబ్బసం తీవ్రతరం కావడంతో దాదాపు వారం క్రితం సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చేరారు. ఆమె చికిత్సకు బాగా స్పందించి బాగా కోలుకున్నారని, ఇవాళ సాయంత్రం 5 గంటలకు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఆమె నివాసంలో తదుపరి చికిత్స కొనసాగించాలని సలహా ఇచ్చారని ఆసుపత్రి సీనియర్ అధికారి వెల్లడించారు.

# శౌర్యానికి ప్రతీక సోమ్‌నాథ్

మొదటి పేజి తరువాయి

సాంకేతికత ప్రాచీన సంప్రదాయాల కలయికతో భారత్ ప్రపంచ యవనికపై తనదైన ముద్ర వేస్తోందని ఆయన స్పష్టం చేశాంఆలయ చరిత్ర నిర్వీర్యానికి గత ప్రభుత్వాలు యత్నంసోమనాథ్ ఆలయ చరిత్రను తుడిచిపెట్టేందుకు గత ప్రభుత్వాలు ప్రయత్నించాయ ని ప్రధాని మోదీ న్నారు. బానిస మనస్తత్వంతో దాని ప్రాముఖ్యతను విస్మరించారని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి విమర్శలు చేశా రు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సర్దార్ పటేల్ చేసిన ఆలయ పునర్నిర్మాణ ప్రయత్నాలను అడ్డుకున్నారని విమర్శించారు. భా రత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించాలని నిర్ణయించుకున్నప్పుడు అభ్యంతరాలు వ్యక్తం చేశార ని ధ్వజమెత్తారు. సోమ్‌నాథ్‌పై విదేశీ దురాక్రమణదారులు అనేక దండయాత్రలు చేశా రని ప్రధాని అన్నారు. ఈ ఆలయం.. ధైర్యం, త్యాగాలు, దృఢసంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు. 1000 సంవత్సరాల తర్వాత కూడా ఆలయంపై త్రివర్ణపతాకం జెండా ఎ గురుతూనే ఉందని, అది భారత దేశ స్ఫూర్తి ని ప్రపంచానికి చాటుతోందని వెల్లడించా రు. సోమ్‌నాథ్ స్వాభిమాన్ పర్వ్.. భారతదేశ విశ్వాసానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. 1951 మే 11న మళ్లీ దర్శనభాగ్యం పుణ్యక్షేత్రంపై గజనీ మహ్మద్ క్రూర, హింసాత్మక దండయాత్ర చేసింది 1026 జనవరిలోనేనని ప్రధాని పేర్కొన్నారు. ఆలయంపై దాడికి వెయ్యేళ్లయిన సందర్భంగా ప్రధాని మోదీ ఇటీవల ప్రత్యేక వ్యాసం రాసిన సంగతి తెలిసిందే. ఆలయ పునరుద్ధరణ తర్వాత 1951 మే 11న ఆనాటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమక్షంలో ఆలయంలో భక్తులకు మళ్లీ దర్శనభాగ్యం కలిగిందని చెప్పారు.

దాడి జరిగిన ప్రతిసారీ ఆలయాన్ని కాపాడుకునేందుకు ప్రజలు దృఢంగా అడ్డుపడ్డారని, కొందరు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేసుకున్నారుమోదీ కాన్వాయ్ వెంట 108 అశ్వాలసుమారు కిలోమీటరు పొడవునా సాగిన శౌర్యయాత్రలో 108 అశ్వాల ఎస్కార్ట్ మధ్య ప్రధాని ప్రజలకు అభివాదం చేశారు. సోమ్‌నాథ్ శౌర్యయాత్రలో ప్రధాని మోదీ కాన్వాయ్ వెంట108 అశ్వాలు పాల్గొన్నాయి. ఈ యాత్రకు భారీ సంఖ్యలో హాజరైన ప్రజలు.. మోదీ, మోదీ అని నినాదాలు చేస్తూ ప్రధానికి ఘనస్వాగతం పలికారు. ఇక ఇక్కడ 108 అశ్వాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. వాటిని ఈ యాత్ర కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చారు. ఆలయం వైపు వెళ్తున్న ప్రధానికి అవి ఎస్కార్ట్‌గా మారినట్లు ఆ సన్నివేశం తలపించింది. అనంతరం మోదీ సోమ్‌నాథ్ ఆలయానికి చేరుకొని, పూజలు నిర్వహించారు.

## నరేగాకు 8 లక్షల కోట్లు

**గత 12 ఏళ్లలో ఖర్చు చేసిన కేంద్ర ప్రభుత్వం**

**కాంగ్రెస్ కంటే బీజేపీయే అధిక నిధులు కేటాయించింది**

**అవినీతిని నిరోధించేందుకే వీబీ జీ రామ్ జీ చట్టం**

**దేశంలో ఎంజీఎన్ఆర్ఈజీఏకు ముందే ఉపాధి పథకాలు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు**



హైదరాబాద్, : 2013 నుంచి నరేగా (మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం)కు రూ.లక్షల కోట్లు ఖర్చు చేస్తే, 2014 నుంచి ఇప్పటి వరకు మోదీ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు ఖర్చు పెట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. అవినీతిని నిరోధించేందుకు వీబీజీరామ్‌జీ చట్టం తీసుకొచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈ చట్టంపై వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ...భారతదేశంలో ఉపాధి హామీ పథకాలు 1960 నుంచే అమలులో ఉన్నప్పటికీ, దశాబ్దాలుగా వచ్చిన ప్రతి పథకమూ నిర్మాణాత్మక లోపాలు, లీకేజీలు, అవినీతితో బారిన పడి పేద ప్రజలకు అన్యాయం జరిగిందని అన్నారు. ఈ లోపాలను సరిదిద్దేందుకే పారదర్శకత, జవాబుదారీతనం కలిగిన ఆధునిక సాంకేతికతతో వీబీజీరామ్‌జీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. భారతదేశం 2047 నాటికి వికసిత్ భారత్‌గా మారే దిశగా దృఢంగా ముందుకెళ్తోందని పేర్కొన్నారు. ఒకప్పుడు 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ నేడు అతిపెద్ద 4వ స్థానానికి చేరుకుందని, త్వరలోనే ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతోందని తెలిపారు. ఈ మారుతున్న ఆర్థిక వాస్తవాలకు అనుగుణంగా పాత సంక్షేమ మోడళ్లలో మార్పులు అవసరమని, అందుకే వీబీజీరామ్‌జీ అనివార్యమని స్పష్టం చేశార మహాత్మా గాంధీ పేరుపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న మక్కువపై ఆయన ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ లేదా ఇందిరా గాంధీ పేర్లకు బదులుగా హైదరాబాద్ విమానాశ్రయానికి మహాత్మా గాంధీ పేరు ఎందుకు పెట్టలేదని నిలదీశారు. భారత దేశంలో ఉపాధి పథకాలు ఎంజీఎన్ఆర్ఈజీకు ముందే అమలులో ఉన్నాయని గుర్తు చేశారు. 1989లో జవహర్ రోజ్ గార్ యోజన నుంచి ప్రారంభమైన ఉపాధి పథకాలు అనేక మార్పులు చెంది, 2005లో ఎన్ఆర్ఈజీఏ (నరేగా)గా మారాయని, ఆ సమయంలో మహాత్మా గాంధీ పేరు పెట్టాలనే ఆలోచన కాంగ్రెస్‌కు ఎప్పుడూ రాలేదని విమర్శించారు. 2021 మార్చి 16న బ్రౌన్ యూనివర్సిటీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, కాంగ్రెస్ మోడల్ "రన్ అవుట్ ఆఫ్ స్టీమ్ అయిపోయింది" అని, 1990 విజన్‌ను 2004లో ప్యాకేజింగ్ చేయడం ఇక పనిచేయడం లేదని స్వ యంగా అంగీకరించారని గుర్తుచేశారుఈ చట్టంతో రాష్ట్రాల బాధ్యత పెరుగుతుంనరేగా కింద కేంద్ర ప్రభుత్వం దాదాపు 100 శాతం అన్‌స్కిల్డ్ వేతనాలను భరించడం వల్ల, రాష్ట్రాలు ఆర్థిక బాధ్యత లేకుండా వ్యవహరించాయని, వేతనాల కృత్రిమ పెంపు, భారీ లీకేజీలు చోటుచేసుకున్నాయని అన్నారు. దానికి భిన్నంగా వీబీజీరామ్‌జీ చట్టం 60:40 నిధుల భాగస్వామ్య మోడల్‌ను ప్రవేశపెడుతుందని, దీని ద్వారా రాష్ట్రాల బాధ్యత, ఆర్థిక క్రమశిక్షణ, జవాబుదారీతనం పెరుగుతాయని తెలిపారు. యూపీఏ పాలన కాలంలో నరేగా కింద జరిగిన కుంభకోణాలపై డాక్యుమెంటెడ్ ఉదాహరణలను కూడా ఆయన ప్రస్తావించారఉత్తరప్రదేశ్‌లో (2011) నకిలీ జాబ్ కార్డులు, కల్పిత పనులు, లేనిపోని వ్యక్తులకు చెల్లింపుల ద్వారా రూ. 10,000 కోట్లకు పైగా దుర్వినియోగం జరిగిందని చెప్పారు. అలాగే ఒడిశా సంబల్పూర్ జిల్లాలో (2012) మరణించినవారికి, పని చేయలేని వారికి, పెన్షనర్లకు వేతనాలు చూపించడం, నకిలీ పనిదినాలు, డూప్లికేట్ బిల్లులు వంటి అవకతవకలు జరిగాయని వివరించారు. ఈ చట్టం ముఖ్య ఉద్దేశాలు.. ఉపాధి హామీ రోజులను 100 నుంచి 125 రోజులకు పెంపు, కనీసం 50 శాతం పనులు గ్రామ పంచాయతీల ద్వారా అమలు, గ్రామసభలు, గ్రామ పంచాయతీలు గ్రామాభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం వంటి అంశాలున్నాయన్నారుఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యదర్శి ఓం ప్రకాష్ ధన్ కర్, పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డా.ఎన్.గౌతమ్‌రావు, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, కిసాన్ మోర్చా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బస్వాపురం లక్ష్మీనర్సయ్య, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.బూర నర్సయ్యగౌడ్, సీనియర్ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, పాపయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 16 నుంచి సీఎంమున్సిపల్ ప్రచారం

మొదటి పేజి తరువాయి

జడ్చర్లలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి, మహబూబ్‌నగర్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపన చేసి, ఇదే పట్టణంలో ఏర్పాటుచేసే బహిరంగసభలో ప్రసంగించనున్నారు 18న పాలేరులో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనల అనంతరం ఖమ్మం పట్టణంలో నిర్వహించే ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారు. అనంతరం అక్కడే సీపీఐ వందేళ్ల సభలో పాల్గొంటారు. అదేరోజు సాయంత్రం ములుగు జిల్లా మేడారం చేరుకుని, అక్కడ రాత్రి బస చేస్తారు. 19న ఉదయం 6.30 గంటలకు కొత్తగా నిర్మించిన సమ్మక్క-సారలమ్మ గద్దెలను సీఎం ప్రారంభించి మొక్కులు తీర్చుకుని హైదరాబాద్ చేరుకుంటారు. అదేరోజు సాయంత్రం దావోస్‌కు బయలుదేరి వెళతారు. అక్కడినుంచి 25న అమెరికా వెళతారని తెలుస్తోంది. ఫిబ్రవరి ఒకటో తేదీన రేవంత్ తిరిగి హైదరాబాద్‌కు వస్తారని పార్టీవర్గాలు చెబుతున్నాయి. ఈ కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించలేదు. ఒక్కోచోట లక్ష మందితో సభ: ఫిబ్రవరి 3 నుంచి మళ్లీ ఉమ్మడి జిల్లాల్లో వరసగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సభలు ఏర్పాటు చేయనున్నారు. మున్సిపల్ ఎన్నికలకు హైదరాబాద్ మినహా మిగిలిన 9 ఉమ్మడి జిల్లాల్లో ఒక్కోచోట లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలనేది కాంగ్రెస్ ప్రచార వ్యూహం. ఈ సభలను విజయవంతం చేయడానికి ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం లేదా ఒక ఉమ్మడి జిల్లా పర్యవేక్షణ బాధ్యతలను ఒక్కో మంత్రికి అప్పగించాలని సీఎం ఇప్పటికే సూచించారు. ఈ మేరకు ఏ జిల్లాకు ఏ మంత్రి అనేది పార్టీ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. లోక్‌సభ నియోజకవర్గాలకు కాకుండా.. ఉమ్మడి జిల్లాలకు ప్రస్తుతం ఇన్‌ఛార్జి మంత్రులుగా ఉన్నవారికే సభల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలనే యోచనలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) ఉన్నట్లు సమాచారం. పీసీసీ రూపొందించిన ప్రతిపాదనలపై ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించిన తరవాత మంత్రుల జాబితాను విడుదల చేస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ 'ఈనాడు'కు చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం వార్డులు, ఛైర్మన్ పదవులు గెలవాలనే లక్ష్యంతో సభలు, ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## వనదేవతల వైభవాన్ని ప్రపంచానికి చాటుతాం

మొదటి పేజి తరువాయి

తాడ్వాయి, : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో మహా జాతరను విజయవంతంగా నిర్వహించి వనదేవతలు సమ్మక్క, సారలమ్మల వైభవాన్ని ప్రపంచానికి చాటుతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లు, గద్దెల పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు ఆదివారం రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, సాంఘిక, గిరిజన సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లతో కలిసి ఆయన మేడారాన్ని సందర్శించారు. స్థానిక హరిత హోటల్‌లో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో భట్టి మాట్లాడుతూ రూ. 251 కోట్లు వెచ్చించి గద్దెల ప్రాంగణం పునర్నిర్మాణ పనులను చేపడుతున్నామన్నారు. రెండ్రోజుల్లో పనులన్నీ పూర్తవుతాయన్నారు.

## సీఎంకు నిరుద్యోగుల వద్దకు వెళ్లే తీరిక లేదా..?

హైదరాబాద్, : నిజాయతీ కలిగిన మోసగాడు రేవంత్‌రెడ్డి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ లోని అన్నివర్గాల ప్రజలను 24 నెలలుగా మోసం చేస్తున్నాడని అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ మాజీ మేయర్ శ్రీలత ప్రేమ్‌గౌడ్ తన అనుచరులు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సమావేశం లో ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పార్టీ సీనియర్ నేత కార్తీక్ రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నిరుద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా నిరస నలు చేస్తున్నారని, వారు చేస్తున్న ఆందోళన ను గౌరవించి వారిని పిలుచుకొని, ఉద్యోగా లు ఇస్తామని భరోసా ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని, తూతూ మంత్రం గా కేవలం మీడియా హెడ్‌లైన్ల కోసం ఇచ్చిన జాబ్ క్యాలెండర్‌పైన దృష్టి సారించి దాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో బట్టల షాపు ప్రారంభోత్సవానికి పోయిన రేవంత్‌రెడ్డి పక్కనే గతంలో రాహుల్‌గాంధీ నిరుద్యోగులతో సమావేశమైన గాంధీనగర్‌కు ఎందుకు పోలేదని ప్రశ్నించారు. సీఎంకు బూతుల భాష మాత్రమే వచుకాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయమని అడిగితే, సీఎం రేవంత్‌రెడ్డి తట్టుకోలే క పోతున్నాడని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డికి తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాషలు రా వని, ఆయనకు వచ్చిన ఏకైక భాష బూతుల భాష అని ఎద్దేవా చేశారు. హామీలను అమ లు చేయమన్నందుకు ప్రతిపక్షాలను, ప్రజలను, ప్రతి ఒక్కరిని బూతులతో తిడుతున్నా రని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ కనిపిస్తే ధైర్యం వస్తది అని ప్రజలు అనుకుంటు న్నారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఎవరి దగ్గర డబ్బులు లేకుండా పరిస్థితులు దిగజారిపోయాయని, వ్యాపారాలు తగ్గిపోయా యి, ఉపాధి దొరకకుండా పోయిందని, దీని కి రేవంత్‌రెడ్డి ప్రభుత్వమే కారణమన్నారుపది సంవత్సరాల కింద హైదరాబాదులో ఉ న్న కరెంటు కోతలు, తాగునీటి తిప్పలు, అస్తవ్యస్తపు రోడ్లను హైదరాబాద్ నగర ప్రజలు చూశారని, రాష్ట్రంలో మిషన్ భగీరథతో పా టు హైదరాబాద్, ఇతర పట్టణాల్లో విస్తృతమైన తాగునీటి ప్రాజెక్టులతో తాగునీటి స మస్యలు 90 శాతానికి పైగా పరిష్కరించామ ని గుర్తు చేశారు. పార్టీ మారి కాంగ్రెస్‌లో చేరి న ఫిరాయింపు ఎమ్మెల్యేల పరిస్థితి చాలా దయనీయంగా ఉన్నదని, నియోజకవర్గాల్లో కాం గ్రెస్ ఎమ్మెల్యేలమని చెప్పుకుంటూ, స్పీకర్ దగ్గర మాత్రం బీఆర్ఎస్ పార్టీ అంటున్నారని ఎద్దేవా చేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఏమి అభివృద్ధి చూసి కాంగ్రెస్‌లో చేరిండో నియోజకవర్గ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

## మేం బాగానే ఉన్నాం

మొదటి పేజి తరువాయి

సందేశం పంపారు. ఈ విషయాన్ని మదురో కుమారుడు నికోలస్ మదురో గెర్రా శనివారం ప్రకటించారు.

పాలక యునైటెడ్ సోషలిస్ట్ పార్టీ ఆఫ్ వెనిజులా నాయకులు, కార్యకర్తల సమావేశం కరాకస్‌లో జరిగింది. దీనిలో ఎంపి అయిన 35 ఏళ్ల గెర్రా మాట్లాడుతూ " ఆయన బలంగా ఉన్నారని, మేము విచారించవద్దని న్యాయవాదులు మాకు చెప్పారు" అని అన్నారు. తన తండ్రి మాటలను ఉటంకిస్తూ, "మేము క్షేమంగా ఉన్నాము. నేను ఒక పోరాట యోధుడిని" అని ఆయన పేర్కొన్నారు. అమెరికా సైన్యం గతవారం మదురోను కిడ్నాప్ చేసి న్యూయార్క్ నగరంలోని బ్రూక్లిన్‌లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్‌లో బంధించింది. ఆ సమయంలో ఆయనకు గాయాలైన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆయన ఆరోగ్యంగా ఉన్నారని కూడా గెర్రా తెలిపారు. తన తండ్రి ఆత్మవిశ్వాసం చెక్కుచెదరలేదని, ప్రభుత్వం, పార్టీ (చావిస్మో) మద్దతుదారులు ఐక్యంగా, దృఢంగా ఉన్నారని తెలిపారు. తన తండ్రి అసమాన శక్తివంతుడని, ఆయన్ని ఏ విధంగాను వారు ఓడించలేరని తెలిపారు. వెనిజులా మాజీ అధ్యక్షుడు చావేజ్ మనకు ఐక్యతను నేర్పారని, అమెరికా దుర్మార్గానికి వ్యతిరేకంగా వెనిజులా ప్రజలు పోరాడాలని గెర్రా పిలుపునిచ్చారు. మాతృభూమి కోసం పోరాడదాం, కారకాస్ చివరివరకూ నిలుస్తుంది, విజయం కోసం పోరాడదాం అంటూ ఆయన నినదించారుమదురో దంపతులను తిరిగి తీసుకొస్తాం : డెల్సీ రొడ్రిగజ్వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రొడ్రిగజ్ మిరాండా రాష్ట్రంలో శనివారం జరిగిన ఒక కమ్యూనిటీ కార్యక్రమంలో మాట్లాడుతూ మదురో, ఆయన భార్యను తిరిగి తీసుకువస్తామని ప్రతిజ్ఞ చేశారు. వెనిజులా నాయకత్వంలో, ప్రభుత్వ కార్యకలాపాల్లో ఎటువంటి అనిశ్చితి లేదని ఆమె స్పష్టం చేశారు. వెనిజులాలో అధికార శూన్యత ఉందనే అమెరికా అనుకూల మీడియా ప్రచారాన్ని ఆమె ఖండించారు. "ఇక్కడ ఎటువంటి గందరగోళం లేదు. వెనిజులా ప్రజలే అధికారంలో ఉన్నారు, అధ్యక్షుడు నికోలస్ మదురో ప్రభుత్వమే ఇక్కడ పనిచేస్తుంది" అని ఆమె పునరుద్ఘాటించారు. శాంతి, స్థిరత్వం, దేశ భవిష్యత్తుకు హామీ ఇవ్వడానికి ఐక్యంగా ఉండాలని ఆమె ప్రజలను కోరారు.

## వైద్య సదస్సులు రాష్టానికే గర్వకారణం

హైదరాబాద్, : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివా రం ప్రతిష్టాత్మక 32వ జాతీయ స్థాయి ఇండియన్ సొసైటీ ఆఫ్ ఓరల్ ఇంప్లాంటాలజిస్ట్స్ (ఐఎస్ఓఐ2026) కాన్ఫరెన్స్ బ్రోచర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి వైద్య, దంత వైద్య సదస్సులు నిర్వహించబడటం రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు. డిజిటల్ యు గానికి అనుగుణంగా రీ జనరేట్, రీ స్టోర్, రీహాబిలిటేట్ అనే నినాదంతో నిర్వహించనున్న ఈ కాన్ఫరెన్స్, ఓరల్ ఇంప్లాంటాలజీ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనలు, ఆధునిక చికిత్సా విధానాలను దేశ వ్యాప్తంగా దంత వైద్యులకు చేరువ చేస్తుందని పేర్కొన్నారుడా. సి. శరత్ బాబు, సీని యర్ డెంటల్ సర్జన్, ఇంప్లాంటాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్స్, ఐఎసెస్ఓఐ 2026 ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుడు, అఫిషియల్ స్పోక్స్ పర్సన్ మాట్లాడుతూ.. కాన్ఫరెన్స్ ద్వారా డిజిటల్ ఇంప్లాంటాలజీ, అడ్వాన్స్డ్ రీజనరేటివ్ టెక్నిక్స్, ప్రిసిషన్-బేస్డ్ రిస్టోరేటివ్ సొల్యూషన్స్‌పై లోతైన అవగాహన కల్పించడమే మా ప్రధాన లక్ష్యం. దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రముఖ నిపుణులతో జ్ఞాన మార్పిడి జరగడం వల్ల యువ దంత వైద్యులకు ఇది అరుదైన అవకాశంగా నిలవనుంది అని తెలిపారు. కార్యక్రమంలో ఐఎస్ఓఐ-2026 ఆర్గనైజింగ్ చైర్మన్ డా. విజయ శ్రీనివాస్, సెక్రటరీ డా. పద్మరాయ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఓరల్ ఇంప్లాంటా లజీ రంగంలో ఉన్న తాజా పరిజ్ఞానం, క్లినికల్ నైపుణ్యాలు, పరిశోధన ఫలితాలను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశం. హైదరాబాద్‌లో ఈ స్థాయి జాతీయ సదస్సు నిర్వహించబడటం దంత వైద్య అకడమిక్ రంగానికి మరింత బలాన్ని ఇస్తుంది అని అన్నారు. 2026 సెప్టెంబర్ 4 నుంచి 6 వరకు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా జరగనున్న ఈ జాతీయ సదస్సుకు దేశ, విదేశాల నుంచి ప్రముఖ ఓరల్ ఇంప్లాంటాలజిస్టులు, అకడమిషియన్లు, పరిశోధకులు హాజరుకానున్నారు.

## ప్రత్యేకం పేరుతో పైసా వసూల్!

నిర్మల్, జనవరి 11 : నిర్మ ల్ జిల్లాలో టీజీ ఆర్టీసీ ద్వారా నడపబడుతున్న ఆర్టీసీ బస్సులో పండుగ సీజన్ వచ్చిందంటే చాలు ఊర్లకు వెళ్లే రావాలంటేనే ప్రజలు నరకయాతన పడుతున్నారు. ప్రభుత్వం మహిళల కు మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్న నేపథ్యంలో పల్లెవెలుగు ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లో ఉచిత ప్రయాణానికి మహిళలు అర్హులు కావడంతో ఇప్పటికే అన్ని టీజీ ఆర్టీసీ బస్సులో మహిళలతో కిటకిటలాడుతున్నాయి. నిర్మల్ భైంసా డిపో పరిధిలో ఉన్న టీజీ ఆర్టీసీ బస్సులో దసరా దీపావళి సంక్రాంతి ఇలా ఏ పండుగ లు అయినా సొంత ఊర్లకు వెళ్లాలంటే ఉన్న చార్జీ కంటే అదనపు చార్జీ చెల్లిస్తేనే సంతులకు వెళ్లవలసిన దుస్థితి ఏర్పడింది నిర్మల్ జిల్లాలోని నిర్మల్, భైంసా, ఖానాపూర్ ముధోల్, బాసర తదితర ప్రాంతాల నుంచి వేలాది సంఖ్యలో విద్యార్థులు హైదరాబాద్ నిజామాబాద్, వరంగల్, సికింద్రాబాద్, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ చదువుతున్నారు. వీరికి ప్రభుత్వం ఈ నెల 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించింది. దీంతో విద్యాసంస్థలు చదివిన విద్యార్థులు సొంత గ్రామానికి వస్తుంటున్నారు. ముఖ్యంగా మంచిర్యాల, ఆదిలాబాద్, బెల్లంపల్లి, ఆసిఫాబాద్ తదితర ప్రాంతాల్లో గురుకులాల్లో సుమారు 3000 మంది విద్యార్థులు నిర్మల్ వాసులు చదువుకుంటారు. హైదరాబాద్ సికింద్రాబాద్ మల్కాజ్‌గిరి తదితర ప్రాంతా ల్లో లక్ష వరకు పిల్లలు ఉంటారు. హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ ఇతర ప్రైవేటు రంగాల్లో వేలాది మంది ఉద్యోగులు పనిచేస్తారు. వీరి పిల్లలకు సెలవులు రావడంతో సొంత ఊరికి వచ్చి వారం రోజులు కుటుంబ సభ్యులు బంధువులతో సొంత ఊర్లో గడిపేందుకు మొగ్గు చూపుతారు. అయితే సొంత ఊర్లకు వెళ్లే వారికి టీజీ ఆర్టీసీ ఆయా రోడ్ల రద్దీనిబట్టి బస్సులు ఏర్పాటు చేయాలి. కానీ ఆర్టీసీ అధికారులు బస్సుల కొరతను చూపించి ప్రత్యేక సర్వీసుల పేరుతో స్పెషల్ బోర్డులు పెట్టుకొని ఆ బస్సులో ఫ్రీ టికెట్ చెల్లుబాటు కాదంటూ ఉన్న ఛార్జి కంటే అదనంగా 50% చార్జీలు వసూలు చేస్తున్నారు. ఇది ఏ పండుగ అయి నా పరిపాటుగా మారిపోయిందిపండుగను సొంత ఊరిలో హాయిగా జరుపుకుందామనుకుంటే ఆర్టీసీ చార్జీల మోత వారిని మరింత ఇబ్బందికి గురిచేస్తుంది. ప్రైవేట్ బస్సులో భద్రత లేకపోవడం ఆర్టీసీ చార్జీల పెంపు కారణంగా ప్రైవేటు బస్సులు కూడా చార్జీలను పెంచుతూ కెపాసి కంటే ఎక్కువగా ప్రయాణికులను ఎక్కించుకోవలసిన పరిస్థితి నెలకొంది . నిర్మల్ జిల్లాకు బాసర రైల్వే కనెక్టివిటీ ఉన్న ముథోల్, బాసర, తాండూర్, భైంసా ప్రాంత విద్యార్థులు ప్రజలు మాత్రమే దాన్ని ఉపయోగించుకుంటారు. రైళ్లలో రద్దీ పెరిగింది. రిజర్వేషన్ దొరకకపోవడంతో గత్యంతర లేక టీజీ ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తున్నట్టు ప్రయాణికులు పేర్కొంటున్నారఅధిక చార్జీలతో జేబులకు చిలిపండుగల వేల టీజీ ఆర్టీసీ ప్రయాణికుల ను గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యంగా రద్దీ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక బస్సుల పేరుతో అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బంది గొడవ పెట్టుకుంటున్నారు. స్పెషల్ బోర్డు పెట్టి దాని పక్కన ఎక్స్‌ప్రెస్ బోర్డ్ ఏర్పాటు చేసి నిర్మల్, భైంసా, ఆదిలాబాద్ డిపోలో చెందిన వందనా లు బస్సులు హైదరాబాద్, సికింద్రాబాద్ నిజామాబాద్, కరీంనగర్, జగిత్యాల, మేడ్చల్, ఘట్‌కేసర్, వరంగల్, మంచిర్యాల తదితర ప్రాంతాలకు నడిపిస్తున్నారు. సాధారణంగా ఎక్స్‌ప్రెస్ సర్వీసులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తే ఉన్న చార్జీకంటే 50% అదనపు చార్జీలను వసూలు చేస్తున్నారునిర్మల్ నుండి నిజామాబాద్‌కు రూ. 110ఉండగా రూ. 130 లు, మంచిర్యాలకు రూ. 180 ఉండగా రూ. 250, హైదరాబాద్‌కు రూ. 380 ఉండగా రూ. 450 వరకు చార్జీలు వసూలు చేస్తున్నట్టు ప్రయాణికులు పేర్కొంటున్నారు. నిర్మల్, భైంసాకు రూ. 90 చార్జీ ఉండగా రూ. 110 వ సూలు చేస్తున్నారు. అదనంగా చార్జీలు వసూలు చేయడంపై మండిపడుతున్నారు. అధిక చార్జీలపై ఇప్పటికి స్థానిక బస్టాండ్లో సుదూర వద్ద ఏమీ లేదని ఆర్టీసీ పెద్దలను అడిగారని ముక్కుసూటిగా సమాధానం చెబుతున్నారు. బస్సుల కొరత పేరుతో. టీజీ ఆర్టీసీ ఆదా య వనరులను పెంచుకునేందుకు పండుగ సెంటిమెంట్‌ను వాడుకోవ డంపై పండుగ సం తోషం కంటే ప్రయాణాల చార్జీలే వారిని ఎక్కువగా ఇబ్బందికి గురిచేస్తున్నాయి.

# ఖోఖో, కబడ్డీ క్రీడలను ప్రోత్సహించాలి

**జాతీయ స్థాయి ఖోఖో పోటీలు చారిత్రక వరంగల్ నగరం వేదికగా జరగడం సంతోషం**
**రాష్ట్ర పౌరసరఫరాలు, సాగునీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**కాజీపేట రైల్వే స్టేడియంలో 58వ సీనియర్ నేషనల్**
**ఖో ఖో ఛాంపియన్షిప్ 2025-2026 మెన్, విమెన్ పోటీలు ప్రారంభం**
**జాతీయస్థాయి ఖోఖో పోటీలను ప్రారంభించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి**



హనుమకొండ ప్రతినిధి, జనవరి 11,తరంగాలు: :ఖోఖో, కబడ్డీ క్రీడల్లో క్రీడాకారులను ప్రోత్సహించాలని రాష్ట్ర పౌర సరఫరాలు, సాగునీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. జాతీయస్థాయి ఖోఖో క్రీడా పోటీలకు చారిత్రక వరంగల్ నగరం వేదికగా నిలవడం సంతోషకరంగా ఉందన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కాజీపేట రైల్వే స్టేడియంలో 58వ సీనియర్ నేషనల్ ఖో ఖో ఛాంపియన్షిప్ 2025-2026 మెన్, విమెన్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను రాష్ట్ర పౌర సరఫరాలు , సాగునీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు సుధాంశ్ మిట్టల్, రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షుడు జంగా రాఘవ రెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా తో పాటు ఖో ఖో జెండాను మంత్రులు ఆవిష్కరించారు. 29 రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులతో పాటు నేవి, పోలీస్, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించగా మంత్రులు గౌరవ వందనం స్వీకరించారు. క్రీడాకారులతో కలిసి క్రీడా జ్యోతితో రాష్ట్ర అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డి ర్యాలీగా వేదిక వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడలకు గుర్తింపు తీసుకొచ్చేలా ఖోఖో, కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలను విస్తృతంగా ప్రోత్సహించాలని అన్నారు. జాతీయ స్థాయి ఖోఖో పోటీలు చారిత్రక వరంగల్ నగరంలో నిర్వహించబడటం రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు.యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ పెంపొందించడంలో ఈ పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగడానికి ఇలాంటి వేదికలు అవసరమని తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 1400 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున క్రీడాకారులకు సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 79 జట్లు ఈ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటుండడం ఆనందదాయకంగా ఉందన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూక్రీడలలో రాణిస్తూ దేశానికి క్రీడాకారులు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. భారతదేశంలో పుట్టిన ఖోఖో క్రీడ విశ్వ క్రీడగా ఎదిగి ప్రపంచవ్యాప్తంగా విశ్వఖ్యాతి పొందాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. హనుమకొండ జేఎన్ఎస్లోని ఇండోర్ స్టేడియంలో ఖోఖోతో పాటు ఇతర క్రీడల అభివృద్ధి కోసం కోటిన్నర రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అందుకు అభివృద్ధి పనులు చేపట్టేందుకు సంబంధిత శాఖలు ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి సూచించారు. క్రీడాకారులు తమకు ఇష్టం ఉన్న ఏ క్రీడలోనైనా పూర్తిస్థాయిలో మనసుపెట్టి ఆడాలని ఆయన హితవు పలికారు. క్రీడలు ఎవరి సొత్తు కాదని, క్రీడాకారుల స్వశక్తి, కృషి, నిబద్ధత పైనే విజయాలు ఆధారపడి ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, సమగ్ర క్రీడా అభివృద్ధి దిశగా ముందుకెళ్తోందని తెలిపారు. గ్రామస్థాయి నుంచే క్రీడాకారుల ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర క్రీడా పాలసీని అమలు చేయనుందని మంత్రి చెప్పారు. దేశం తరఫున అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ శాతాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు.




అలాగే క్రీడాకారుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణా కార్యక్రమాలు, ఆధునిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ స్థాయి ఖోఖో పోటీలను ఘనంగా నిర్వహించి జిల్లా పేరు, తెలంగాణ రాష్ట్ర పేరు జాతీయస్థాయిలో వినిపించేలా చేసినందుకు నిర్వాహకులు జంగా రాఘవరెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారుఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ సుదాంశ్ మిట్టలమాట్లాడుతూ జాతీయ స్థాయి ఖోఖో పోటీలను ఇక్కడ భారీ స్థాయిలో నిర్వహించడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఖోఖోకు లభిస్తున్న ఆదరణ దేశవ్యాప్తంగా ఈ క్రీడకు ఉన్న ప్రాధాన్యతను స్పష్టంగా చాటుతోందని ఆయన పేర్కొన్నారఈ జాతీయ స్థాయి ఖోఖో పోటీలలో దేశం నలుమూలల నుంచి 1,400 మందికిపైగా క్రీడాకారులు పాల్గొనడం అత్యంత హర్షణీయమని అన్నారు. యువతలో ఖోఖోపై పెరుగుతున్న ఆసక్తికి ఇది నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. ఖోఖో క్రీడను ఆసియా కప్ పోటీలతో పాటు వివిధ అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలలో చేర్చేందుకు కృషి కొనసాగుతోందని సుదాంశ్ మిట్టల్ వెల్లడించారు. ఖోఖోను ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందిన క్రీడగా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. ఖోఖో క్రీడాకారులకు అంతర్జాతీయ వేదికలు అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారఈ సందర్భంగా ఖో ఖో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయి ఖోఖో పోటీలకు తెలంగాణ రాష్ట్రం వేదికగా నిలవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు సుధాంశ్ మిట్టల్, ప్రధాన కార్యదర్శి ఉపకార్ సింగ్, ఇతర ప్రముఖులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు హాజరుకావడం సంతోషంగా ఉందన్నారుమాజీ ఎంపి, జాతీయ స్పోర్ట్స్ పాలసీ అడ్వాయిజర్ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట స్టేడియంలో వివిధ రాష్ట్రాల క్రీడాకారులతో మినీ ఇండియా




తలపిస్తుందన్నారు. 78 జట్లు పాల్గొనడం గొప్ప విషయం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడాకారులు అని, రాష్ట్రంలో క్రీడలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేనా రెడ్డి మాట్లాడుతూ 840 కోట్లలోపు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. హెల్తీ తెలంగాణలో భాగంగా క్రీడా మైదానాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో క్రీడా పాలసీని తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారులు పతకాలు సాధించే విధంగా క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు ప్రదర్శించిన స్వాగత నృత్యంతో పాటు ఉర్సు కరీమాబాద్ ఎంజెపి విద్యార్థినులు చక్ దే ఇండియా పాటకు, ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు చేసిన నృత్యం ఆకట్టుకున్నాయి. అదేవిధంగా 2008 బీజింగ్ ఒలింపిక్స్ లో అర్చరీ లో పాల్గొన్న వర్ధినేని ప్రణీతను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, తదితరులు ఘనంగా శాలువాలతో సత్కరించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొంటుండడంతో ప్రత్యేక సందడి నెలకొందిఅంతకుముందు వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పరకాల ఆర్డీఓ నారాయణ మంత్రులకు పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, నర్సంపేట, భూపాలపల్లి ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, నేషనల్ ఖోఖో ఫెడరేషన్ ప్రతినిధులు త్యాగి, గోవింద్ శర్మ , రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు, కోచ్ లు, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు



# విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

వరంగల్ ప్రతినిధి, జనవరి 11,తరంగాలు : వరంగల్ లోని కీర్తి గార్డెన్లో తెలంగాణ విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారి ఆహ్వానం మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విశ్వబ్రాహ్మణ కుల దైవం చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.





అనంతరం మాట్లాడుతూ, గత ఎన్నికల్లో విశ్వబ్రాహ్మణ సంఘాల కుటుంబ సభ్యులు ఏకతాటిపై నిలబడి సహకరించిన తీరు అభినందనీయమని తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నివసిస్తున్న విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులందరం సమన్వయంతో కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి విశ్వబ్రాహ్మణ కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో విశ్వబ్రాహ్మణుల కోసం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి 250 గజాల స్థలాన్ని ఇప్పటికే కేటాయించామని తెలిపారు. ఈ భవనం సంఘ కార్యకలాపాలకు కేంద్రంగా ఉండేలా పూర్తి సహకారం అందిస్తామని అన్నారు.అదేవిధంగా ఇంటి స్థలాలు కలిగిన విశ్వబ్రాహ్మణ కుటుంబాలకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద తప్పకుండా ఇళ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని, ఈ వర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.



## గీత కార్మికుడి కుటుంబానికి కుట్టుమిషన్ పంపిణి




వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 11,తరంగాలు : కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారి ఆధ్వర్యంలో గీత కార్మికుడి కుటుంబానికి కుట్టు మిషన్ అందజేశారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు ముత్యం యాకాంబ్రం కులవృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో తాడిచెట్టు పైనుంచి పడి తీవ్ర గాయాలయ్యాయి. జిల్లా కార్యదర్శి ఆఫ్ నార్త్ అమెరికా సభ్యులు శ్రీనివాస్,గణేష్ వెంటనే స్పందించి కానా అసోసియేషన్ ద్వారా బాధిత కుటుంబానికి 20వేల విలువచేసే కుట్టు మిషన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు జనగాం యాకయ్య, మండల కార్యదర్శి సట్ల సూరయ్య తదితరులు ఉన్నారు.

## వనదేవతలను దర్శించుకున్న ప్రొఫెసర్ కోదండరాం

ములుగు ప్రతినిధి, జనవరి 11,తరంగాలు : వనదేవతలను తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఆదివారం దర్శించుకున్నారు.ముందుగా గట్టమ్మ తల్లి ని దర్శించుకున్న ప్రొఫెసర్ కోదండరాం అనంతరం మేడారం సమ్మక్క-సారలమ్మ వన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతర సమయం సమీపిస్తున్న సందర్భంగా సమ్మక్క సారలమ్మ ఆలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని మేడారంలో ఉన్న అధికారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వరదేవతలను దర్శించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలిశాల రాజేష్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు చిల్ల రాజేంద్రప్రసాద్, ములుగు జిల్లా కార్యదర్శి మాడిశెట్టి శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.





## గర్జన సభకు తరలివెళ్ళిన ఆర్యవైశ్యులు






జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 11,(తరంగాలు): హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరగనున్న ఓసీ సింహ గర్జన భారీ బహిరంగ సభకు జఫర్ గడ్ మండల ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలివెళ్ళారు.జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఓసీ కమీషన్ ను ఏర్పాటు చేయాలని,ఈడబ్ల్యూసీ రిజర్వేషన్ల అర్హతకు ఆదాయపరిమితి పెంచాలనే తదితర డిమాండ్ లతో రాష్ట్ర స్థాయి సదస్సును ఆదివారం హన్మకొండలో జరుగుతున్నట్లు ఆర్యవైశ్యులు తెలిపారు. సంఘ నాయకులు అంచూరి యుగందర్ ,దాంశెట్టి సోమన్న,ఇమ్మడి అశోక్ ,గందె సోమన్న,బోనగిరి శ్రవణ్ కుమార్ ,పాలకుర్తి రాజన్న,దాంశెట్టి రామయ్య,బజ్జూరి,ఇమ్మడి అనీల్, సుధీర్ ,హరిశంకర్ ,బజ్జూరి సంతోష్ ,బెలిదె వెంకన్న,పట్టూరి శ్రీధర్ ,రమేష్ ,తదితరులు ఈ సమావేశానికి తరలివెళ్ళారు.

# కార్మికుల శ్రమ దోపిడీకి కేంద్రం వత్తాసు

**హక్కుల కాలరాసేందుకే కేంద్రం నూతన కార్మిక చట్టాలు**

**నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయబోమని తెలంగాణ సర్కారు తీర్మానించాలి**

**మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్**

**కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**

**ఫిబ్రవరి 12న కార్మికుల సమ్మెలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నాలి**

**కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి**

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**




హన్మకొండ ప్రతినిధి, జనవరి 11,తరంగాలు : భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నందు ఆదివారం ఉద్యోగ కార్మిక హక్కుల సాధన కోసం జిల్లా స్థాయి సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూశ్రామికులు దశాబ్దాల పోరాటాల ద్వారా, రక్తం చిందించి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం"ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" (వ్యాపారం సులభతరం చేయడం) అనే ముసుగులో, కార్మికుల జీవితాలను "ఈజ్ ఆఫ్ ఫైరింగ్" (సులభంగా తీసివేయడం) గా మార్చేస్తోంది.వంద ఏళ్ల క్రితం పోరాడి 29 కార్మిక చట్టాలను సాధించడం జరిగిందని, కేంద్రంలోని బీజేపీ సర్కారు ఉద్యోగ, కార్మికులు ఎంత వ్యతిరేకించినా... కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని అన్నారు. పాత కార్మిక చట్టాల రద్దు పూర్తిగా కార్మిక సంక్షేమ వ్యతిరేక చర్య అని విమర్శించారుకేంద్ర ప్రభుత్వం ఉద్యోగ, కార్మికులకు వ్యతిరేకంగా 4 నూతన చట్టాలను తీసుకొచ్చి కార్మిక, ఉద్యోగులకు కనీస హక్కులు లేకుండా కాలరాసే ప్రయత్నం చేస్తోందికేంద్ర ప్రభుత్వం, రైతులను, కార్మికులను నూతన చట్టాల పేరుతో మోసం చేయాలని ప్రయత్నిస్తోందని వివరించారుకేంద్రం నూతనంగా తెచ్చిన 4 కార్మిక కోడ్‌ల కారణంగా కార్మికులు కనీసం వేతనం, సెలవులు, నిరసన చేసే హక్కులను సైతం కోల్పోతున్నారని తెలిపారునూతన కార్మిక చట్టాల కారణంగా చిన్న తరహా పరిశ్రమల్లో పని చేసే కార్మికులు వారి పూర్తి హక్కులను కోల్పోతారు. 8 గంటల పని విధానంపోయి నిర్బంధ 12 గంటల విధానం రాబోతోంది.కార్మికులు వారి హక్కుల కోసం నిరసన, ధర్నాలు చేయకుండా, వారిని ఉద్యోగాల్లోంచి తొలగించడం, పరిహారం కోసం అడిగే హక్కు లేకుండా చేసే విధంగా నూతన కార్మిక




చట్టాలను కేంద్రం ప్రభుత్వం రూపొందించింది. ఉద్యోగ, కార్మిక, కర్షకులు హక్కులకు రక్షణ కల్పించాలి, కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గతంలో రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తెస్తే రైతులు ఉద్యమానికి తలవంచిన కేంద్రం వాటిని వెనక్కి తీసుకోవడం జరిగిందని, ఆ రైతుల ఉద్యమ స్ఫూర్తితో కేంద్రంపై పోరాడుదాంకార్మిక సంఘాలు పిలుపునిచ్చిన ఫిబ్రవరి 12 దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొందామని పిలుపునిచ్చారు.మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ...కార్మికుల శ్రమ దోపిడీకి కేంద్రం వత్తాసు పలుకుతోందన్నారు.హక్కుల కాలరాసేందుకే కేంద్రం నూతన కార్మిక చట్టాలు తెచ్చింది.నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయబోమని తెలంగాణ సర్కారు తీర్మానించాలి.కార్మికుల హక్కులను కాలరాసేలే విధంగా కేంద్ర ప్రభుత్వ వైఖరి ఉంది.ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులకు తీవ్రంగా అన్యాయం చేస్తోందన్నారు.వ్యవసాయ కార్మికులకు క్షమాపణ చెప్పి పార్లమెంటులో ఆమోదపరిచిన బిల్లులను ఏ విధంగా రద్దు చేసుకున్నారో అదే విధంగా ఈ కార్మిక చట్టాలను సైతం వెనక్కి తీసుకోవాలి.కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ సంక్షేమం కోసం పాటుపడే చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగానే రద్దు చేసింది.రాజ్యాంగ హక్కులను రక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం... తన బాధ్యత నుంచి తప్పించుకొని సమాజంలో వ్యత్యాసాలను పెంచే విధంగా ధనవంతులు మరింత ధనవంతులుగా, పేదవారు మరింత కడు పేదవారిగా జీవించే విధానాన్ని ప్రోత్సహించడం చాలా బాధాకరం అన్నారు.కేంద్రం 29 చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను కార్మికులపై బలవంతంగా రుద్దడాన్ని బీఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత 10 ఏండ్లలో పార్లమెంట్‌లో ఎటువంటి చర్చ లేకుండానే అనేక బిల్లులను, చట్టాలను ఏకపక్షంగా ఆమోదం తెలుపుతోంది. ఈ విధానం ప్రజాస్వామ్యానికి హానికరం అన్నారు.కేంద్రంలోని బీజేపీ హయాంలో ప్రభుత్వ రంగ సంస్థలు అన్నిమూతపడుతున్నాయి.భారత రాష్ట్ర సమితి పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ మాట్లాడుతూ4 నూతన కార్మిక చట్టాల రద్దు కోసం భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఇప్పటికే రాష్ట్ర స్థాయి కార్మికుల కోసం సదస్సును నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు.బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లాలల్లో కార్మికుల పక్షాన సదస్సు నిర్వహించనున్నట్లు, దానిలో భాగంగా హనుమకొండ జిల్లా సదస్సును దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించామని అన్నారు. కేంద్రానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం సైతం ఉద్యోగుల, కార్మికల పొట్టకొడుతోందని విమర్శించారు.రిటైర్డ్ ఉద్యోగుల రిటైర్డ్ బెనిఫఫిట్స్ సైతం చెల్లించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాల కారణంగా ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారుకాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పొట్టకొట్టి వారు ఆత్మహత్యలకు పాల్పడేలా చేస్తోందని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల కారణంగా ఉద్యోగ, కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని అన్ని సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమాలను రూపొందించనున్నట్లు తెలిపారు.సదస్సు చేసిన 10 తీర్మానాలు...1. బేషరతుగా 4 నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలి, 29 పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి2. కార్మిక హక్కుల కోసం పోరాడిన పోస్టల్ డిపార్టమెంట్ జాతీయ నాయకుడు మహదేవయ్య ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి3. రాష్ట్రంలోని లేబర్ కోర్టుల్లో ట్రిబ్యునల్స్‌ని పునరుద్ధరించాలి, పూర్తి స్థాయి న్యాయమూర్తులను నియమించాలి4. పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల క్లెయిమ్స్‌లను వెంటనే విడుదల చేయాలి, కార్మికులకు వైద్య శిబిరాలు నిర్వహించాలి5. తెలంగాణ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలు రూ.12 వేల భృతి, ఆటో కార్పొరేషన్, చనిపోయిన ఆటో కార్మికులకు ఎక్స్‌గ్రేషియా అందించాలి6. షాపింగ్ మాల్స్‌లో పని చేస్తున్న కార్మికులకు మౌలిక వసతులు, ఉద్యోగ రక్షణ కల్పించాలి.7. కేంద్ర, రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్‌ను వెంటనే విడుదల చేయాలి8. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలి.9. అన్ని కార్మిక సంఘాలు ఆర్థిక పరిపుష్టి కోసం పరస్పర సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవాలి10. ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై పునరాలోచించాలి... ఫిల్డ్ అసిస్టెంట్స్ వేతనాలు పెంచాలి, ఉపాధి హామీని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలి, నూతన నియామకాలు చేపట్టాలిఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నాయిని రవి, జిల్లా కో కన్వీనర్ మల్లేశం, పోస్టల్ ఉద్యోగ సంఘాల నాయకులు యాదవ రెడ్డి, వెంకటేశ్వర్లు, బీఎస్ఎన్ఎల్ కార్మిక సంఘం నాయకులు సంపత్ రావు, వివిధ కార్మిక సంఘాల నాయకులు తేలు సారంగపాణి, కాటాపురపు రాజు , మంజుల యువరాజు, ఈసంపల్లి సంజీవ, జయరాం, బాబు, ధర్మరాజు,రఘు, స్వామి, భిక్షపతి, మహేందర్,రమేష్, మంజుల, రమ, రాజు, సమ్మయ్య, గిరి, శ్రీధర్, శివరాజ్, చంద్రమోహన్, పరుశురాములు, తిరుపతి, గోపాల్, రవి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సంఘటిత అసంఘటిత రంగా కార్మిక నాయకులు పాల్గొన్నారు.



---

**నేషనల్ గేమ్స్ లో సత్తా చాటిన**

## అక్కల్ చెడ యువకుడు ...



చెన్నారావుపేట జనవరి 11 తరంగాలు

నేషనల్ గేమ్స్ లో చెన్నారావు పేట మండలం అక్కల్ చెడ గ్రామ యువకుడు భూక్య ప్రకాష్ సత్తా చాటాడు..నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆశీస్సులతోగ్రామానికి చెందిన భూక్య ప్రకాష్ ఒరిస్సా రాష్ట్రంలోని కటక్ లో జరిగిన 33 వ జూనియర్ నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాదించినట్లుగాయువకుని తల్లి దండ్రులు భూక్య స్వరూప-రవి లు తెలిపారు.. ఈసందర్భంగా యువకుడు అండర్19 నేషనల్ ఛాంపియన్షిప్ సాధించడం పట్ల తల్లి దండ్రులు తాత నానమ్మ పెద్దనాన్నలు మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ -సరిత గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్ భూక్య శ్రీనివాస్-శ్రేదేవి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మారుమూలప్రాంతంలోని అక్కల్ చెడ గ్రామంలో మట్టిలో మాణిక్యమైన భూక్య ప్రకాష్ నేషనల్ గోల్డ్ మెడల్ సాధించడం గర్వంగా ఉందని గ్రామస్తులు ఆనందంవ్యక్తంచేశారు..యువకుడు ప్రకాష్ హైద్రాబాద్ లోని హకీం పేట స్పోర్ట్స్ పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి ప్రస్తుతం పూణేలో స్పోర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు.. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అక్కల్ చెడ గ్రామాన్ని జాతీయ స్థాయిలో నిలిపిన యువకుడు ప్రకాష్ మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా గ్రామస్థులు కుటుంబ సభ్యులు కోచ్ ఉపాధ్యాయులుఅభినందించారు..

---

# రోడ్డు ప్రమాదాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**పెట్రోల్ బంక్ కు 100 మీటర్ల దూరంలో రోడ్డుపై బ్లింకర్స్,రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు**

**రోడ్డు భద్రత ప్రమాణాలపై పెట్రోల్ బంక్ నిర్వాహకులకు అవగాహన సదస్సు**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 09 తరంగాలు : రోడ్డుపై ప్రమాదాల నియంత్రించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత ప్రమాణాలపై శుక్రవారం పెట్రోల్ బంక్ నిర్వాహకులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల ఒక వ్యక్తి దురదృష్టవశాత్తు మరణించినా, వైకల్యం పొందినా ఒక కుటుంబం దెబ్బతింటుందని అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెట్రోల్ బంక్ ఎంట్రీ, ఎగ్జిట్ కు కొద్ది దూరం నుంచి కర్వ్ ఉంటూ ప్రధాన రోడ్డు కలిసే విధంగా అవసరమైన మార్పులు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పెట్రోల్ బంక్ డీలర్లకు సూచించారు. నూతనంగా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే సమయంలో ఎంట్రి, ఎగ్జిట్ వద్ద కర్వ్ తో కూడిన రోడ్డు ఉండేలా చూడాలని అన్నారు. పెట్రోల్ బంక్ ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ లకు దూరంలో ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. పేట్రోల్ బంక్ కు ఇరు వైపులా 100 మీటర్ల దూరంలో రోడ్డుపై బ్లింకర్స్, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పెట్రోల్ బంక్ లో పని చేసే సిబ్బంది యూనిఫాం ద్వారా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడంపై ప్రచారం కల్పించాలని అన్నారు. పెట్రోల్ బంకు వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ తప్పని సరిగా ఉండాలని, పెట్రోల్ బంక్ నిర్వాహకులు, సిబ్బందికి సీపీఆర్ ట్రెయినింగ్ అందించాలని, దానికి అవసరమైన కార్యాచరణ తయారు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెట్రోల్ బంక్ వద్ద సెల్ ఫోన్ వాడక పోవడం, వాహన ఇంజన్ ఆఫ్ చేయడం కీలకమని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. జిల్లాలో అధికంగా ప్రమాదాలు జరుగుతున్న 50 రోడ్లను గుర్తించి అక్కడ మున్సిపల్, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవే, రెవెన్యూ, రవాణా శాఖ సంయుక్తంగా పరిశీలించి ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ డి. జగదీష్, డి.ఎల్.ఎం.ఓ. ప్రవీణ్ కుమార్, ఆర్ అండ్ బి డిఈ జి. రాధిక, పౌర సరఫరాల శాఖ కార్యాలయ సిబ్బంది, వివిధ పెట్రోల్ బంక్ నిర్వాహకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నా




---

# నేస్తం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మండలస్థాయి క్రికెట్ పోటీలు..



పాలేరు ఆర్సీ, 11జనవరి ( తరంగాలు) : అబ్రశ్రీకుసుమంచి హైస్కూల్లో నేస్తం వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం నిర్వాహకులు ప్రారంభించారు. ఈ పోటీలలో వివిధ గ్రామాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలను గత పది సంవత్సరాల నుంచి నేస్తం ఫౌండేషన్ నుంచి నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ అధ్యక్షుడు చిలకల నాగార్జున తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతిని కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి మైపాల్ దంపతులు, చెన్ను వెంకటరమణ ఉపసర్పంచ్ రెండవ బహుమతిని, మాజీ సర్పంచ్ చెన్నా మోహన్ మూడో బహుమతి జోతుల వెంకయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు విజయ్ శివ సోదరులు, కూసుమంచి దావత్ హోటల్ ప్రొప్రైటర్ కుమార్ మాన్ అఫ్ ది సిరీస్, బుర్ర వీరస్వామి జ్ఞాపకార్థం బెస్ట్ బౌలర్ అవార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ కృష్ణవేణి, చెన్న మోహన్ రావు (మాజీ సర్పంచ్ ) చెన్ను వెంకటరమణ ఉపసర్పంచ్ ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు చిలకల నాగార్జున, సభ్యులు శివ, విజయ్, వెంకటేష్, జ్యోతుల శివ, డి సురేష్, ఉపేందర్, మిగతావారంతా కలిసి మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు నాగార్జున మాట్లాడుతూ ఈ క్రీడల ద్వారా వచ్చిన నగదు ను పేద విద్యార్థుల సహాయం కోసం నేస్తం ఫౌండేషన్ వినియోగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, మరిన్ని గ్రామాల క్రీడాకారులు పోటీలలో పాల్గొనాలని కోరారు.

# వర్ధన్నపేటలో ఉధృతమైన ఆందోళనలు

**100 పడకల ఆస్పత్రి కోసం బైక్ ర్యాలీ-దీక్షలకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, రాంధాన్ తండా సర్పంచ్ వెంకన్న**
**దీక్షలో పాల్గొన్న వర్ధన్నపేట హైస్కూల్ పూర్వ విద్యార్థులు**

వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 11,తరంగాలు : వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం కోరుతూ వర్ధన్నపేట సాధనా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలు ఉధృతమయ్యాయి. నాలుగో రోజు వర్ధన్నపేట యువత బైక్ ర్యాలీ నిర్వహించింది. స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన సాధనా సమితి సభ్యులు, యువకులు





అనంతరం ఊరంతా బైక్ ర్యాలీ చేసి వర్ధన్నపేట పాత ఆస్పత్రి స్థలంలోనే 100 పడకల ఆస్పత్రిని పూర్తి చేయాలని నినాదాలు చేశారు. అనంతరం వర్ధన్నపేట జెడ్పీ హైస్కూల్ 1990-91 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు దీక్షలో పాల్గొన్నారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, రాంధాన్ తండా సర్పంచ్ వెంకన్న రిలే దీక్షలకు సంఘీభావం తెలిపి దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినంత మాత్రాన నిర్ణయాలు మార్చుకుంటూ పోవడం సరి కాదన్నారు. రెండేళ్ల క్రితమే శంకుస్థాపన పడి నిధులు కూడా విడుదలైన ఆస్పత్రిని మరో చోటికి తరలించడానికి ప్రయత్నించడం



సిగ్గుచేటన్నారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా వెళ్తే ప్రజల చేతిలో తిరస్కారం తప్పదని హెచ్చరించారు. రాంధాన్ తండా సర్పంచ్ వెంకన్న మాట్లాడుతూ వర్ధన్నపేటలోనే 100 పడకల ఆస్పత్రి కడితే చుట్టుపక్కల గ్రామాలకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సాధనా సమితి సభ్యులు, అఖిలపక్ష నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నాం

**దొంగతనాలు నియంత్రణకు పటిష్టమైన రక్షణ చర్యలు**
**సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి**
**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 11 తరంగాలు : సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో పోలీస్ పహారా మరింత పెంచుతున్నామని ఆయన తెలిపారు. దీనికి అనుగుణంగా ప్రజలు సైతం తమకు సహకరించాలని కోరారు. ఊరికి వెళ్లే ప్రజలు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు విలువైన వస్తువులను తమ వెంట తీసుకుని వెళ్లాలని లేదా.. బ్యాంకు లాకర్ లో అయినా దాచి పెట్టుకోవాలని సూచించారు. దొంగతనాల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో వీధుల్లో పెట్రోలింగ్ ,బీట్ గస్తీ ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. దొంగతనాల నివారణకు రాత్రిపూట కాలనీలతో పాటు కమిషనరేట్ పరిధిలోని బస్టాండ్, ఆటో అడ్డా, రైల్వే స్టేషన్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించామని తెలిపారు.పోలీసుల సూచనలుఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పందా కప్పి ఉంచాలి. మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి.. పక్క డోర్లకు తాళం వేయడం మంచిది.ఊరు వెళ్లేముందు ఇంట్లో బంగారు, వెండి, డబ్బు వంటి విలువైన వస్తువులను బీరువాలో పెట్టకూడదు. బ్యాక్ లాకర్లలో దాచుకోవడం మంచిది. విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు. బీరువా తాళాలు ఇంట్లో కప్ బోర్డులు లేదా ఇతర ప్రదేశాలలో ఉంచకూడదు.ఊరు వెళితే ఇంటి పక్కనవారికి, సంబంధిత పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలి. అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి. మీ మొబైల్ కి నోటిఫికేషన్ వచ్చేలా.. ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు



దిక్కులు కవర్ అయ్యేలా కెమెరాలు పెట్టాలి. స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్‌ను తమ ఫోన్లలో ఉంచుకోవడం మంచిదిచుట్టుప్రక్కల వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం, ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ఇంట్లో ఎవరైనా మహిళలు, వృద్ధులు వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని చెప్పాలి. ప్రతి ఒక్కరు ఈ సూచనలను పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## తరంగాలు ఎఫెక్ట్...
# స్పందించిన అధికారులు

**ఉప్పరపల్లి హేమద్రి కుంట చెరువు కట్టకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు**





చెన్నారావుపేట, జనవరి 11, తరంగాలు: తరంగాలు దినపత్రిక వార్త కథనానికి అధికారులు స్పందించారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామ పరిధిలోని హేమద్రి కుంట చెరువు కట్టకు పడిన బుంగను ఇరిగేషన్ అధికారులు తక్షణమే పూడ్చివేసి రైతుల్లో భరోసా నింపారు.వివరాల్లోకి వెళ్తే...ఉప్పరపల్లి గ్రామంలోయాదాద్రి కుంట చెరువు కట్టకు బుంగ పడటంతో సాగునీరు వృధాగా పోతోందని, దీనివల్ల కట్ట బలహీనపడి తెగిపోయే ప్రమాదం ఉందని, తద్వారా సాగునీటి కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ శనివారం రోజున (తరంగాలు జాతీయ దినపత్రికలో) కథనం ప్రచురితమైంది.ఈ కథనంపై ఇరిగేషన్ శాఖ అధికారులు మెరుపు వేగంతో స్పందించారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ డీఈ స్వామి నాయక్, ఏఈ నితిన్ ఆదివారం క్షేత్రస్థాయిలో చెరువును పరిశీలించారు. పరిస్థితి తీవ్రతను గుర్తించిన వారు, వెంటనే జెసిబి సహాయంతో పిచ్చి చెట్లను తొలగించి పనులు ప్రారంభించి నారు, బుంగ పడిన చోట మట్టిని నింపి పటిష్టమైన మరమ్మతులు చేపట్టారు. సాగునీరు వృధా కాకుండా అరికట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు,కాంగ్రెస్ క్లస్టర్ ఇంచార్జ్ తప్పేట రమేష్, యువ నాయకుడు వట్టే శ్రీనివాస్ రెడ్డి, గ్రామ ప్రజలు రైతులు తదితరు పాల్గొన్నారు.తమ గోడును పత్రికా ముఖంగా సత్వరమే స్పందించి మరమ్మత్తులు చేపట్టే విధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన తరంగాలు జాతీయ దినపత్రిక'కి,గ్రామ రైతులు హర్షంతో కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్రీడలతో బంగారు భవిష్యత్తు

**జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన రాజనాల శ్రీహరి**



వరంగల్ ప్రతినిధి, జనవరి 11,తరంగాలు : క్రీడలతో బంగారు భవిష్యత్తు ఉంటుందని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లో రంగశాయి పేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వాలీబాల్ జిల్లా స్థాయి పోటీలు -2026 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాగ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. అనంతరం రాజునాల శ్రీహరి మాట్లాడుతూ క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయాని చెప్పారు. చదువుకే ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వకుండా క్రీడాల్లో కూడ విద్యార్థులు రాణించేలా విద్యార్థులను తల్లితండ్రులు ప్రోత్సహించాలని కోరారు. క్రీడాల వైపు విద్యార్థులు మొగ్గు చూపాలని, క్రీడాలతో కూడ విద్యార్థులకు గుర్తింపు వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్,పోటీల నిర్వహకులు సి తరుణ్.పి. సందీప్ డి కిషోర్. ఆర్కె. దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలుతెలుసుకునేందుకు బస్తీబాట
# తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.



కల్వకుర్తి. జనవరి 11 తరంగాలు ప్రతినిధి

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోనికాలనీ లోసమస్యలనుతెలుసుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్తీబాట నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.13వ వార్డులో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పత్య నాయక్, ఆ వార్డు ముఖ్య నాయకులు గుజ్జరి గోపి, చాంద్ పాషా, అచ్చయ్య రమేష్ ఆధ్వర్యంలో శనివారం బస్తీబాట నిర్వహించారు. బస్తీబాటకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ కాలనీలో తిరుగుతూ కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. విద్యుత్ లైట్లు,త్రాగునీరుడ్రైనేజీ,రోడ్లు,పారిశుద్ధం మౌలిక వసతులపై ప్రజలుసమస్యలువిన్నవించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ భవిష్యత్తులో కూడా ఆమనగల్లు అభివృద్ధికి కట్టుబడి ఉంటామనితెలిపారు.అనంతరంఅనంపూర్తిగా ఉన్నఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ ను సందర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ఎలాంటి పనులు చేపట్టలేదని ఆరోపించారు. మున్సిపల్ అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి, ఎంగలి రఘు, కమటం వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్, మాజీ ఉపసర్పంచ్ గుమ్మకొండ రాజు, బిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షులు డేరంగుల వెంకటేష్,బిఆర్ఎస్ మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివ కుమార్, సైదులు గౌడ్, నాగిళ్ల జగన్, ఎనుమల్ల రమేష్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య, కొమ్ము ప్రసాద్, జంతుక కిరణ్ వరికుప్పల గణేష్, వస్పుల రంజిత్, లండంయాదగిరి శ్రీరాములు,దారయా దయ్య,ముజాహిద్, లలితమ్మవిమలమ్మ,కాజా,అషు,అజ్జుకుర్షితబేగం,అమృతమ్మ,కళావతి,భారతమ్మ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు



# కోనాపురం గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

చెన్నారావుపేట జనవరి 11 తరంగాలు :వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో ఆదివారం సంక్రాంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ మైదం రాకేష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి



మాధవరెడ్డి తల్లి కీ.శ్రీ.శ్రీ శే.శ్రీ.శ్రీ దొంతి కాంతమ్మ జ్ఞాపకార్థం విజేతలకు, పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులు అందజేశారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ కళను ప్రదర్శించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి గ్రామానికి చెందిన ఎరుకల రాధిక, రెండు బహుమతి ఉప్పుల వర్ష, మూడో బహుమతి గౌటుకుల జ్యోతి, అదనపు బహుమతి బోనగిరి రాధిక అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మైదం రాకేష్ మాట్లాడుతూ: గ్రామ ప్రజలకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి ముగ్గుల పోటీలు నిర్వహించడం ద్వారా మహిళల్లోని ప్రతిభను గుర్తించినట్లు అవుతుందని, మహిళలు కేవలం ఇంటి వరకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుకు నడవాలని కోరారు. ఈ పోటీలకు సహకరించిన గ్రామపంచాయతీ




పాలకవర్గానికి, సిబ్బందికి, మహిళలకు, యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రమీల, మహిళా సంఘాల ప్రతినిధులు శాంతకుమారి, ఉమ, ఉప సర్పంచ్ మండల నరసింహారావులు, వార్డు సభ్యులు శ్రీకాంత్, రాజు, గ్రామస్తులు తిరుమలేష్, రాములు, రాకేష్, నవీన్, అనిల్, వెంకటేష్, శ్రీను, మహిళలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
సోమవారం 12-1-2026

# మాషూక్ రబ్బాని దర్గా ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ







వరంగల్ ప్రతినిధి, 11 జనవరి, తరంగాలు: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఉర్సులో ఆదివారం సాయంత్రం నిర్వహించిన మాషూక్ రబ్బాని దర్గా ఉత్సవాల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. దర్గాకు చేరుకున్న మంత్రికి దర్గా పీఠాధిపతులు సయ్యద్ షా హైదర్ హిలాలోద్దిన్ ఖాద్రీ నవీద్ బాబా, సయ్యద్ షా హైదర్ హిలాలోద్దిన్ ఖాద్రీ ఉబేద్ బాబాలు సాదర స్వాగతం పలికారు. మంత్రి కి సంప్రదాయం ప్రకారం దట్టీ కట్టి, చీరను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ దర్గాలోని మాషుక్ రబ్బాని సమాధికి పుష్పాంజలి సమర్పించి, ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, 500 ఏళ్ళ చరిత్ర వున్న మాషూక్ రబ్బాని దర్గా ఉత్సవాలు తెలంగాణ గంగా జమున సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తాయని అన్నారు. ఎలాంటి సమస్యలున్నా ఈ దర్గాను దర్శిస్తే అన్ని బాధల నుంచి విముక్తి కలుగుతుందని ప్రజలు నమ్ముతారని పేర్కొన్నారు. ప్రతి ఏటా ఎంతో అట్టహాసంగా జరిగే మాషుక్ రబ్బాని దర్గా ఉత్సవాల్లో పాల్గొనడం గొప్ప అనుభూతినిస్తున్నదని మంత్రి తెలిపారు. దర్గా పీఠాధిపతులు సయ్యద్ షా హైదర్ హిలాలోద్దిన్ ఖాద్రీ నవీద్ బాబా, సయ్యద్ షా హైదర్ హిలాలోద్దిన్ ఖాద్రీ ఉబేద్ బాబాల ఆధ్వర్యంలో ఉర్సు (సంధల్) ఉత్సవాలను పెద్ద ఎత్తున చేపట్టడం అభినందనీయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల పట్ల ముఖ్యంగా ముస్లింల అభ్యున్నతికి కట్టుబడి వున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దర్గా అభివృద్ధికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ లక్షలాది రూపాయల నిధులతో చేపట్టిన పనులతో దర్గా రూపురేఖలు మారనున్నాయని అన్నారు. యావత్ తెలంగాణలోనే మాషూక్ రబ్బాని దర్గాను అత్యంత గొప్పగా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికను రూపొందిస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వెనుకబాటుకు గురైన ముస్లిం పేద వర్గాలకు చేరేలా తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, చింతాకుల అనిల్ కుమార్, బాల్నే సురేష్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, మాజీ కో ఆప్షన్ సభ్యురాలు బత్తిని వసుంధర తో పాటు స్థానిక ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా శక్తి పురస్కార్ అవార్డు అందుకున్న సిసి రేణుక






వరంగల్ ప్రతినిధి, జనవరి 11,తరంగాలు : మహిళా శక్తి పురస్కార్ అవార్డు ను వర్ధన్నపేట సిసి రేణుక అందుకున్నారు.వరంగల్ హంటర్ రోడ్ లోని సత్యం కన్వెన్షన్ హాల్లో ఫోగ్రామ్ ఇంచార్జి గడ్డం సుజాత సమక్షంలోసావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని అక్షర దివిటి దినపత్రిక ఎడిటర్ జన్ను రాజు ఆధ్వర్యంలో మహిళా శక్తి పురస్కార్ -2026 అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ జన్ను షిభ రాణిలాయర్ జేజేబిఎల్ మెంబర్ డా. గోపికరాణిమదం. పద్మజదేవి, లయన్ బీసీ అధ్యక్షురాలు బీజేపీ లీడర్చిట్టీమల్ల. దేవిక చక్రి పౌండేషన్ ఫౌండర్ఉమా, నర్సమ్మ, హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా సిసి రేణుక మహిళా శక్తి పురస్కార్ -2026 అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మహిళా శక్తి పురస్కార్ -2026 అవార్డులు 100మంది మహిళలకు అందజేయడం జరిగిందన్నారు.అనంతరం రైతులకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా సిసి రేణుక కు మహిళా సంఘాల ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీసీ లతో పాటు వోఓఏ లు సిఆర్పి లు, మహిళా సంఘాల ప్రతినిధులు ఉన్నారు.







## బచ్చోడు గ్రామంలో కందాల ఉపేందర్ రెడ్డి పేరుతో స్వచ్ఛంద సేవలు ప్రారంభం!



పాలేరు ఆర్సీ, 11జనవరి (తరంగాలు)పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి 66 వ పుట్టిన రోజు జనవరి 09 తేదీన శుక్రవారం బచ్చోడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 8వ వార్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద సుమారు 1500 మందికి భోజనాలు ఏర్పాటు చేసి మండలంలోని ఆదర్శం గా నిలిచారు. అంతేకాకుండా గతంలో మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి చేసిన స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని ఆయన పుట్టినరోజు సందర్భంగా, చనిపోయిన ప్రతి పేద కుటుంబానికి రూ. 5000/- ఆర్థిక సాయం కందాల యూత్ అనే పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బచ్చోడు గ్రామంలో 9వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దుండి వెంకయ్య వారి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి రూ.5000/- ఆర్థిక సహాయం అందించారు.వారి కుటుంబానికి ఏ ఆపద వచ్చిన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షులు సిద్దెన రమేష్



చెన్నారావుపేట జనవరి 11 తరంగాలు చెన్నారావు పేట మండలంలోని బాధిత? కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ పరామర్శించారు.. ఆదివారం భోజ్య తండాలో కాంగ్రెస్ కార్యకర్త జాటోతు నర్సింహ మరణించారు...విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతికకుటుంబ సభ్యులను పరామర్శించారు.. ?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధార రంజిత్ పత్తి నాయక్ తండా సర్పంచ్ జాటోతూ పత్ని వాలియ ఉప సర్పంచ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్ ఉప సర్పంచ్ బానోతు చక్ర గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు బాణోత్ రవి నాయక్ మాజీ సర్పంచ్ స్వామి నాయక్ మాజీ ఎంపీటీసీ దారవత్ రాములు నాయక్ వార్డు సభ్యులు దయ్యాల రాజు సింగరబోయిన కుమార స్వామి ఊరుగొండ సునీత వెంకన్న హర్ష సునీత మురహరి శంకర్ బండి దిలీప్ రఘు తదితరులు పాల్గొన్నారు..

## కలకొండ గ్రామంలో సరిలేరునీకెవ్వరు అనిపించుకుంటున్న జననీ ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్



కల్వకుర్తి. జనవరి 11 తరంగాలు ప్రతినిధి

కలకొండ గ్రామంలో బోరు మోటర్ పనిచేయకపోవడంతో నాన్న ఇబ్బందులు పడుతున్న ఒకటో వార్డు కాలనీవాసులు ఈ విషయాన్ని ఒకటో వార్డు మెంబర్ రాంజీ నాయక్ జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన ఆయన తన సొంత ఖర్చులతో బోరు మోటర్ బాగు చేయించడం జరిగింది.ఈ సందర్భంగా కలకొండ గ్రామ ప్రజలు మాట్లాడుతూ జననీ ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ ఏలాంటి పదవులు లేకున్నా నీటి సమస్య గురించి చెప్పిన వెంటనే బోరు బాగు చేయించడం జరిగిందని ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కలకొండ గ్రామఅభివృద్ధికోసంపాటుపడుతున్న చింతపల్లి వెంకటయ్య గౌడ్ జనని ఫౌండేషన్ తరఫున సేవలు చేస్తూ గ్రామంలో సరిలేరుమీకెవరుఅనిపించుకుంటున్నారని ఇలాగే గ్రామ అభివృద్ధికి పాటుపడాలని గ్రామ ప్రజలు అన్నారు.ఈ కార్యక్రమంలో కలకొండ వార్డ్ మెంబర్స్. రాంజీ నాయక్. రత్లావత్ సరోజా లక్ష్మణ్ నాయక్. ఆలేటిసునీతనారయ్య.వారితోపాటు చింతపల్లి మల్లేష్ గౌడ్.నాయినిఎల్లయ్య.సముద్రాలు వెంకటయ్య. నాగిళ్ల నరేందర్.సింగంరాము.గిన్నగిరి.అంబోజు కృష్ణయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# టీఆర్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జిట్టబోయిన నరేష్



జనగామ ప్రతినిధి, జనవరి 11,తరంగాలు: టీఆర్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జిట్టబోయిన నరేష్ నియమితులయ్యారు.


ఈ సందర్భంగా జిట్టబోయిన నరేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నాకు బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న కు, పార్టీ వర్కింగ్

### తెలంగాణ గడ్డపై సబ్బండ వర్గాల రాజ్యాధికారమే లక్ష్యం

ప్రెసిడెంట్స్ సుదగాని హరిశంకర్ గౌడ్, మాదం రజని కుమార్,ఉమ్మడి జిల్లా ఇన్చార్జి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షురాలు చెరుకూరి మౌనిక యాదవ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శులకు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్లకు,పార్టీ ముఖ్య నాయకులకు నా ఎన్నికకు సహకరించిన మిత్రులకు అందరికి పేరు పేరు నా కృతజ్ఞతలు తెలిపారు. యువతను సంఘటితం చేస్తూ , పేదలు నిరుద్యోగులు అణగారిన వర్గాల సమస్యలపై ఉద్య మాత్మకంగా పోరాడుతానని చెప్పారు.తెలంగాణ గడ్డపై సబ్బండ వర్గాల రాజ్యాధికారమే లక్ష్యంగా మల్లన్న అడుగుజాడలో నడుచుకుంటూ గడప గడపకు పార్టీ సందేశాన్ని తీసుకెళ్లి, తెలంగాణలో యువతను ముందుండి నడిపిస్తానని తెలిపారు .

# బాధిత కుటుంబలకు ఆర్థిక సహాయం

ఐనవోలు, జనవరి 11,తరంగాలు :బాధిత కుటుంబలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బోయిని దేవేందర్ తండ్రి బోయిని కొమురయ్య ఇటీవల మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపటి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు. అనంతరంబోయిని సారమ్మా ఇటీవల అనారోగ్యంతో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంతుందాగా వారిని పరామర్శించి,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, పార్టీ ముఖ్య నాయకులు లిలేతకుల మధుకర్ రెడ్డి, పరుపటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గుడెల్లి



వెంకటయ్య, బెల్లి ఎల్లయ్య, గాడిపెల్లి రాములు, గబ్బేట కొమురయ్య, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, బాధ వీరన్న, బాధ సుధాకర్, చెన్నంగి తదితరులు పాల్గొన్నారు.

printed published by Owened GADDAM NAGARAJU& Printed at arun publication at arun publicatio,HNO 51/1 indhiramma coony 1, nizampet Hyderabad RNI. NO TELTEL/2022/83463& published at HNO 3-123 shivanagar colony Elanda Wardhannapet warangal 506313.. telangana EDITOR:GADDAM NAGARAJU. CELL:9494923460.
Website: tharangalu.com Emalli: nagarajugaddam009@gamail com